keratam.in www.digital.keratam.in

కెరటం

గురువారం, 26 జనవరి 2023 పేజీలు 08




## మానవత్వం మరచిన

# గూడెం వైద్యులు

**బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యేర్రా కామేష్**

**యేర్రా కామేష్ బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**

శామ్, జనవరి25(కెరటం ప్రతినిధి)

కొత్తగూడెం ప్రైవేటు డాక్టర్లు మానవత్వం మరిచి వ్యవహరిస్తున్నారని, వారి నిర్లక్ష్యం కారణంగా అమాయకులు ప్రాణాలు గాలిలో కలిసి పోతున్నాయని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యేర్రా కామేష్ ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంగా మారిన పట్టణంలో కనీస వైద్య సౌకర్యాలు కరువయ్యాయని, ప్రైవేటు డాక్టర్లు 24 గంటలు అందుబాటులో ఉంటామని బోర్డులు ఏర్పాటు చేసి, రాత్రి 10 దాటితే ఇండ్లలో నుంచి బయటకు రావడం లేదని మండిపడ్డారు. అత్యవసర కేసులు వస్తే అక్కడ పని చేసే సిబ్బంది వైద్యులు లేరని చెబుతున్నారని, అత్యవసర వైద్య సహాయం అందించేందుకు ముందుకు రావడం లేదని విమర్శించారు. తెల్లవారు జామున గుండెపోటుతో హాస్పిటల్‌కు వచ్చిన వ్యక్తి రెండు గంటల పాటు తిరిగి తిరిగి చివరికి ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ చనిపోవడం నియోజక వర్గంలో వైద్య పరిస్థితికి నిదర్శనంగా నిలుస్తుందని ఆరోపించారు. సమాజంలో జర్నలిస్టుగా పేరు ప్రఖ్యాతులు ఉన్న వ్యక్తికి ఇటువంటి సంఘటనలు ఎదురైతే సామాన్య ప్రజల పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవాలని పేర్కొన్నారు. అంతా అయి పోయిన తరువాత శవానికి దండలు వేయటం ఎవరి సానుభూతి కోసమని నిలదీశారు. అర్ధరాత్రి ప్రమాదాలు జరిగిన, గుండెపోటు లాంటి అత్యవసర పరిస్థితుల్లో వైద్యం అందించాల్సిన డాక్టర్లు మానవత్వం మరచి వ్యవహరిస్తున్న తీరు సభ్య సమాజం సిగ్గు పడేలా ఉందని తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. పూర్తిగా వ్యాపార ధోరణితో ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని, ప్రభుత్వ స్థలాలను ఉచితంగా తీసుకొని అక్రమ పద్ధతిలో పట్టాలు సైతం పొందారని అయినా ఇక సేవా దృక్పదం ఎక్కడ ఉందని ధ్వజమెత్తారు. వెంటనే ఉన్నతాధికారులు ప్రజారోగ్యం పై దృష్టి సారించాలని ప్రైవేట్ డాక్టర్ల అడ్డగోలు దోపిడీ అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పూర్తిగా ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా వారు విధులు నిర్వహించేలా మానిటరింగ్ చేయాలని తద్వారా అమాయక ప్రజలు బలి కాకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. ప్రైవేటు వైద్యులు ఇకనైనా పద్ధతి మార్చుకొని సేవా భావంతో పని చేయాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో సాయి, అల్లకొండ శరత్,తొర్తి నవీన్, కోళ్ళపూడి ప్రవీణ్ కుమార్, ధనుంజయ్ తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా జ్యుడీషియల్ ఎంప్లాయిస్

# క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

**ఆవిష్కరించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి పసుపులేటి చంద్రశేఖర్ ప్రసాద్**

**శామ్, జనవరి25(కెరటం ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జుడిషియల్ ఎంప్లాయిస్ క్యాలెండర్, డైరీలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పసుపులేటి చంద్రశేఖర్ ప్రసాద్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. బుధవారం తన చాంబర్లో క్యాలెండర్, డైరీలను ఆవిష్కరించిన ప్రధాన న్యాయమూర్తి చంద్రశేఖర్ ప్రసాద్ మాట్లాడుతూ జ్యుడీషియల్ విభాగంలో క్యాలెండర్, డైరీల ఆవశ్యకత ఎంతో ఉంటుందని, అలాంటి ఉపయోగకరమైన జుడిసెల్ క్యాలెండర్‌ను, డైరీలను జ్యూడిషల్ ఉద్యోగులు తయారు చేయించడం అభినందించదగ్గ విషయమని ఆయన జ్యూడిషల్ ఉద్యోగులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జ్యూడిషల్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు రామిశెట్టి రమేష్, దికొండ రవికుమార్, లగడపాటి సురేష్, మల్లికార్జున్, శ్రీనివాసరాజు, ఆర్ నాగేశ్వరరావు, శ్రీరంగం రామ కృష్ణ, నరేంద్ర కుమార్, హరి నారాయణ రెడ్డి, ఏఓ జి అనిత వాణి,మీనా కుమారి, జి.ప్రమీల మౌనిక పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ

# ఒక బూటకం

- **బిజెపి పార్టీది ఒక నాటకం**
- **టిపిసిసి సభ్యులు నాగా సీతారాములు**

**శామ్, జనవరి25(కెరటం ప్రతినిధి)**

బిఆర్ఎస్ పార్టీ ఒక బూటకపు పార్టీ అని బిజెపి పార్టీవన్నీ నాటకాలే నని ఈ రెండు పార్టీల దుర్మార్గ నియంత పాలనను అంతమొందించ డానికి కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ కన్యాకుమారి నుంచి కాశీ వరకు జూడో పాదయాత్ర చేపట్టి ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భరోసా కల్పించారని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరుపై టీపీసీసీ నాగా సీతారాములు మండిపడ్డారు. జనవరి 26 గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జాతీయ జెండాతో పాటు కాంగ్రెస్ పార్టీ జెండాను గ్రామ గ్రామాన ఆవిష్కరించాలని ఆయన ఓ పిలుపునిచ్చారు. కేంద్రంలోని బిజెపి పార్టీ ప్రతిపక్షాలు లేకుండా చేయాలని చూస్తుంటే, రాష్ట్రంలోని టిఆర్ఎస్ పార్టీ దేశంలో రాణించేందుకు బిఆర్ఎస్ ను



ఏర్పాటు చేసి హంగామా చేస్తుందని ఈ 2 పార్టీల వల్ల ప్రజలకు ఏమి ఒరగలేదని ఆయన అన్నారు. రాహుల్ గాంధీ ప్రపంచంలో ఎవరు చేయలేని విధంగా కన్యాకుమారి నుంచి కాశి వరకు 3750 కిలోమీటర్ల జూడో పాదయాత్ర నిర్వహించి అన్ని కులాలను అన్ని మతాలను అన్ని రకాల ప్రార్థన మందిరాలు దేవాలయాలు, చర్చిలు మసీదులలో ప్రత్యేక పూజలు ప్రార్థనలు నిర్వహించారన్నారు. ప్రజలకు భరోసా కల్పిస్తూ చేపట్టిన పాదయాత్రకు వచ్చిన స్పందన చూసిన కేంద్ర ప్రభుత్వం భారత్ జూడో పాదయాత్ర ముగింపు సందర్భంగా నిర్వహించ తలపెట్టిన సభలకు సమావేశాలకు ఉగ్రవాద ముప్పు ఉందంటూ సమావేశాలు నిర్వహించ వద్దంటూ సూచించడం కేవలం కాంగ్రెస్ పార్టీ బలాన్ని అడ్డుకోవడమే అని అన్నారు. రాష్ట్రంలో మాణిక్యరావు ఠాక్రే, రాష్ట్ర టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో హాత్ సే హాత్ జోడో యాత్ర త్వరలో ప్రారంభించడానికి కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందని కాంగ్రెస్ పార్టీ ప్రభంజనాన్ని ఎవరు అడ్డుకోలేరని ఆయన అన్నారు. ఫిబ్రవరి 6 నుంచి ప్రారంభించనున్న ఈ యాత్ర గురించి టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి చర్చించినట్లు ఆయన తెలిపారు. కెసిఆర్ బంగారు తెలంగాణ అని కల్లబొల్లి మాటలు చెప్పి చివరకు బిఆర్ఎస్ అంటూ పార్టీలో తెలంగాణ పేరు తీసేసి తెలంగాణ ప్రజలకు తీవ్ర నిరాశ మిగిల్చారని ఆయన అన్నారు.




# యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ

**శామ్, జనవరి25(కెరటం ప్రతినిధి)**

యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డి ఆదేశాను సారం తెలంగాణ రాష్ట్ర ప్రభత్వం పోలీస్ నియమకాలలో జరిగిన అవకత వకలను వెంటనే తొలగించి అర్హులైన అభ్యర్థుల అందరికి పోలీస్ ఉద్యోగం కల్పించాలని కొత్తగూడెం నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గడ్డం రాజశేఖర్ ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్‌లో సంతకాల సేకరణ చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా గడ్డం రాజశేఖర్ మాట్లాడుతూ రన్నింగ్‌లో క్వాలిఫై అయిన వారందరిని మెయిన్స్ పరీక్షకి అనుమతించాలని, హై కోర్టు తీర్పు ప్రకారం అర్హత కలిగిన అభ్యర్థులందరికి ఏడు మార్కులు కలపాలని డిమాండ్ చేశారు. ఏడు మార్కు లు కలపగా అర్హత సాధించిన వారందరిని మెయిన్స్ పరీక్షకి అనుమతించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ పట్టణ యువ జన కాంగ్రెస్ అధ్యక్షుడు హెచ్ మధు, మురారి, సాయి, గిరీష్, అనుదీప్,శివా వేణు,తదితరులు పాల్గొన్నారు.



## ఆరోగ్యవంతమైన సమాజానికి మొక్కలు

# నాటాలి.. పెంచాలి..

- టిజివోస్ అసోసియేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు, సత్తుపల్లి మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్, లయన్ సంగం వెంకట పుల్లయ్య
- 120వ రోజుకు చేరుకున్న ప్రకృతి హరిత దీక్ష
- సింగరేణి కమ్యూనిటీ హాల్ ప్రాంగణంలో.. మామిడి మొక్క నాటిన వెంకటపుల్లయ్య



**శామ్, జనవరి25(కెరటం ప్రతినిధి)**

మానవ సమాజం ఆరోగ్యంగా జీవించడానికి.. ప్రతి ఒక్కరూ.. మొక్కలు నాటి పెంచాలని టిజివోస్ అసోసియేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు, సత్తుపల్లి మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్, లయన్ సంగం వెంకట పుల్లయ్య అన్నారు. బుధవారం నాడు కొత్తగూడెం మునిసిపాలిటి పరిధిలోని రామవరం సింగరేణి కమ్యూనిటీ హాల్ ప్రాంగణంలో.. లయన్స్ క్లబ్స్ లీడర్స్ సమక్షంలో టిజివోస్ అసోసియేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు లయన్ సంగం



వెంకట పుల్లయ్య ఒక మామిడి మొక్కను నాటారు. ఈ సందర్భంగా వెంకట పుల్లయ్య మాట్లాడుతూ ప్రకృతి హరిత దీక్ష తీసుకుని ప్రతి రోజు కనీసం ఒక మొక్కను, అవకాశాన్ని బట్టి ఎక్కువ మొక్కలకు నాటుతున్నానని తెలియ జేస్తూ.. ఈ రోజు 120వ రోజు సంధర్భంగా లయన్స్ ఇంటర్నేషనల్ పితానీస్ రీజియన్ మీట్ ప్రోగ్రామ్‌లో.. ఆర్‌సి లయన్ పితాని సత్యనారాయణ, పిడిజిలు లయన్ గోపాల రెడ్డి, లయన్ మోహన్ రెడ్డి, లయన్ కోటేశ్వర రావు, గవర్నర్ లయన్ తీగల మోహన్ రావు ఎఫ్‌డిజి లయన్ శివ ప్రసాద్, లయన్ ప్రభాకర్ రెడ్డి, లయన్ యడవల్లి కృష్ణ సమక్షంలో మామిడి మొక్కను నాటడం జరిగింది. లయన్ లీడర్స్.. లయన్స్ లీడర్స్.. పర్యావరణ పరిరక్షణ కోసం వేంకట పుల్లయ్య చేస్తున్న కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో లయన్ లీడర్స్ రాయల శాంతయ్య, గుత్తుల శ్రీనివాస్,బాలు,సమాధానం, మోరే రూప, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.



## సమస్యల పరిష్కారానికి ఎంతటి పోరాటానికైనా

# కాంగ్రెస్ పార్టీ రెడీ

- పరిష్కార సాధనలో ఎంతటి వారితోనైనా ఢీకొంటాం
- మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న
- ఉల్వనూరు గ్రామపంచాయతీ ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్న దేవి ప్రసన్న

**శామ్, జనవరి25(కెరటం ప్రతినిధి)**

ప్రజల సమస్యల పరిష్కారానికి ఎంతటి పోరాటానికైనా కాంగ్రెస్ పార్టీ రెడీ అని, పరిష్కార సాధనలో ఎంతటి వారితోనైనా ఢీకొంటామని మహిళా కాంగ్రెస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం పాల్వంచ మండలం (ఉల్వనూరు గ్రామపంచాయతీ ) నరసింహ సాగర్ గ్రామ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్నటువంటి సమస్యలను మహిళా కాంగ్రెస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గెలిచిన నాయకులు గ్రామాన్ని దత్తత తీసుకుంటామని, ఏ సమస్య ఉన్నా కూడా మేమున్నామంటూ ఓట్లు దండుకొని గ్రామాన్ని గ్రామ ప్రజలను అగాధంలో పడేశారని తెలిపారు. త్రీ ఫేస్ కరెంటు ఇస్తామని ఇప్పటి మట్టుకు అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు పట్టించుకోనటువంటి పరిస్థితి నెలకొందని అన్నారు. త్రీ ఫేస్ కరెంటు వస్తే చేనులకు పంట భూములు సస్యశ్యామలమవుతాయని, తాము మూడు పూటలా తింటారని, డబల్ బెడ్ రూమ్ ఇల్లు లేవు మొన్న వర్షానికి కూలిపోయినటువంటి ఇళ్లకు సైతము ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వనటువంటి పరిస్థితి రోడ్లు లేనటువంటి పరిస్థితి నెలకొందని, పోడు భూముల సమస్య సమస్యగానే ఉండిపోయిందని, ఇలా చెప్పుకుంటూ పోతే చాలా సమస్యలతో ప్రజలు ఇక్కట్లు పడుతున్నారని అన్నారు. సమస్యను వెంటనే పరిష్కరించండి లేదంటే మహిళా కాంగ్రెస్ పోరాటానికి ముందుంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ మండల మహిళా కాంగ్రెస్ నాయకురాలు వజ్య పద్మ, కొమరం రత్నకుమారి, కళ్లెం పాపమ్మ, ఉప సర్పంచ్ నరేష్, కొత్తగూడెం పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీలక్ష్మి, బూర్గంపాడు మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు రేణుక, కార్యదర్శి కళ్యాణి, పాల్వంచ టౌన్ మహిళాకాంగ్రెస్ నాయకురాలు ప్రసీద, యశోద తదితరులు పాల్గొన్నారు.

# ఓటు విశిష్టతపై అవగాహన

**శామ్, జనవరి25(కెరటం ప్రతినిధి)**

జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా చుంచుపల్లి మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో చుంచుపల్లి మండల



ప్రజా పరిషత్ అధ్యక్షురాలు భాదావత్ శాంతి అధ్యక్షతన ఓటు దాని విశిష్టత అంశంపై కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్ రావు ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. ఓటు అనేది శక్తివంతమైన ఆయుధమని, ఓటర్లు కోరుకున్న పాలక వర్గాలను ఎన్నికలలో ఎన్నుకునే అవకాశం ఓటర్లకు మన భారత రాజ్యాంగం కల్పించిందని అన్నారు. కులాలకు, మతాలకు అతీతంగా, వ్యక్తిత్వానికి అనుకూలంగా ఓటు హక్కు వినియోగి జించుకోవాలని చంద్రశేఖర్ సూచించారు. అనంతరం ప్రజాస్వామ్య సాంప్రదాయలను కాపాడుతూ, ప్రతి ఎన్నికలో తాము ఓటు వేస్తూ, ప్రతి ఓటరు నిర్భయంగా ఓటు వేసేవిదంగా వారిలో చైతన్యం తీసుకురావడానికి కృషి సలుపుతామని



అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రతిజ్ఞ చేసారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమేష్, ఎంపీవో సత్యనారాయణ, ఏఈ నాగేందర్ గారు, ఎంపీటీసీలు వట్టికొండ మల్లికార్జున్ రావు,అచ్చా నాగమని, ఇల్లా పరమేష్, కూసన వీరభద్రం, సర్పంచులు రాందాస్, తేజవత్ రతన్ మాలోత్ కళావతి, కో ఆప్షన్ సభ్యులు ఆరిఫ్, ప్రజా ప్రతినిధులు, కొత్తగూడెం నియోజకవర్గం ఓటర్లు మధుసూదన్ రావు (చిన్ని ), డిడ్డి రామన్ తదితరులు పాల్గొన్నారు.

# ఏబీఎన్ రాజుకు నివాళ్లర్పించిన మద్దెల

**శామ్, జనవరి25(కెరటం ప్రతినిధి)**

ఇటీవల హృద్రోగంతో ఆకస్మిక మృతి చెందిన సీనియర్ టీవీ జర్నలిస్ట్ స్వర్గీయ కాళ్లూరి యతి రాజకుమార్ స్వగ్రామమైన జూలూరుపాడు మండలంలోని గుండెపుడి గ్రామంలోని ఆయన స్వగృహానికి బుధవారం సాయంత్రం కవి, సినీ గీత రచయిత, గాయకులు, సమాజసేవకులు, అభ్యుదయ కళాసేవ సమితి జిల్లా అధ్యక్షులు, గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ హోల్డర్ ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ తన బృందంతో వెళ్లి స్వర్గీయ రాజ్ కుమార్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి రెండు నిమిషాలు మౌనం పాటించి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి ధైర్యం చెప్పారు. తమ ప్రగాఢ సంతాపాన్ని సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆచార్య డాక్టర్ మద్దెల మాట్లాడుతూ స్వర్గీయ రాజ్ కుమార్ మంచితనం మానవత్వం కలబోసిన స్నేహశీలి అని, అందరినీ చిరునవ్వుతో పలకరిస్తూ ప్రోత్సహించేవాడని, జర్నలిజంలో విలువలను కాపాడిన స్వర్గీయ రాజ్



కుమార్‌ను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని తెలిపారు. ఆయన అకాలమరణం అటు జర్నలిజం రంగానికి ఇటు సమాజానికి తీరని లోటని ఆచార్య డాక్టర్ మద్దెల ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఓదార్పు కార్యక్రమంలో ఆచార్య డాక్టర్ మద్దెల శివ కుమార్ తో పాటు సంఘ నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి అపరబాలు అల్లిశంకర్, జిల్లా సలహాదారులు మైనార్టీ నాయకులు ఎంఏ మజీద్, జిల్లా ఆర్గనైజర్ స్టీవెన్ లాజరస్ రాజులతో పాటు స్వర్గీయ రాజ్ కుమార్ కుమారుడు చిరంజీవి సాయి ప్రదీప్ (పండు), సోదరులు హైదరాబాద్ సిటీ సివిల్ కోర్ట్ జడ్జ్, ఆచార్య డాక్టర్ మద్దెలకు ప్రియ మిత్రులు ప్రభాకరరావు, ప్రవీణ్ కుమార్ జగదీష్ కుమార్‌లు వారి బంధుమిత్రులు ఉన్నారు.






## జీఎం రమేష్‌కు కృతజ్ఞతల వెల్లువ

**శామ్, జనవరి25(కెరటం ప్రతినిధి)**

టిబిజికేఎస్ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్ ఆధ్వర్యంలో దన్ బాద్ గ్రామస్థులు, ఉద్యోగులు కలిసి ఏరియా జీఎం జక్కం రమేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఇటీవల దన్‌బాద్‌లో కార్మికుల సౌకర్యార్థం డబుల్ బెడ్రూం క్వార్టర్స్ నిర్మించడం కోసం దన్‌బాద్ ఎంపిక చేయడం జరిగింది. అయితే 60 నుండి 70 సంవత్సరాల నుండి అక్కడే నివాసం వుంటున్న ప్రజలు కొంత అసహనానికి గుర య్యారు. అయితే అట్టి విషయం రజాక్ దృష్టికి దన్ బాద్ పెద్దలు తీసుకెళ్లారు. అయితే క్వార్టర్స్ నిర్మాణం వేరొక చోటికి మార్చి నిర్మిస్తే కార్మికులు వారి కుటుంబాలు సంతోషిస్తారు అని జీఎం జక్కం రమేష్‌ని కోరారు. దానికి జీఎం సానుకూలంగా స్పందించి మాట ఇచ్చినందుకు గాను దన్‌బాద్ ప్రజలు ఉద్యోగులు రజాక్ ఆధ్వర్యంలో కొత్తగూడెం ఏరి యా జీఎం జక్కం రమేష్‌ని కలిసి శాలువ కప్పి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంద నాగరాజు, శ్రీరాములు,కీర్తి వోధైయ్యా బాచి, శ్యం, వినోద్ అశోక్ ,పోతరాజు ప్రసాద్, రంజిత్ పాల్గొన్నారు.



## టీబీజీకేస్ ముఖ్య కార్యకర్తల సమావేశం

**శామ్, జనవరి25(కెరటం ప్రతినిధి)**

రామవరం టీబీజీకేస్ ఆఫీస్ నందు కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్, ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడమైనది. రజాక్ మాట్లాడుతూ తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ది.27 శుక్రవారం రోజున మైన్స్, డిపార్ట్మెంట్‌లలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాల గురించి చర్చించడం జరిగింది. కొత్తగూడెం ఏరియాలో ఉన్న సమస్యల పై మాట్లాడడం జరిగింది, ఈ కార్యక్ర మంలో నాయకులు చిలక రాజయ్య, ఎస్కే గౌస్, ఎం.డి సత్తార్ పాష, కే నటరాజ్, సుద్దాల నర్సింగం, శనిగరపు కుమార్, ఈ. మోహన్ రెడ్డి, ఎం.కేశవరెడ్డి, నిమ్మల రాజేశ్వరరావు, ఎండి రహీం,వినయ్,కె నాగేశ్వరరావు, నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలా షులు, పాల్గొన్నారు.

## హాత్ సే హాత్ జోడో అభియాన్

## నల్గొండ పార్లమెంట్ ఇంచార్జిగా పోట్ల

**శామ్, జనవరి25(కెరటం ప్రతినిధి)**



ఏఐసిసి అగ్ర నేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రకు కొనసాగింపుగా జనవరి 26 నుండి దేశ వ్యాప్తంగా ప్రారంభించనున్న హాత్ సే హాత్ జోడో అభియాన్ కార్యక్రమానికి టిపిసిసి అధ్యక్షుడు ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు సీఎల్పీ లీడర్ మల్లు భట్టివిక్రమార్క సూచనలతో నల్గొండ పార్లమెంట్ ఇంచార్జిగా టిపిసిసి ఉపాధ్యక్షుడు మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు నియమితులయ్యారు. పోట్ల నియామకం పట్ల ఉమ్మడి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తరుపున హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. అభినందనలు తెలిపిన వారిలో రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ మరియు టీపీసీసీ సభ్యులు జేబీ శౌరీ, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ మోతుకూరి ధర్మారావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏనుగుల అర్జునరావు, అల్లాడి నరసింహారావు, 21వ వార్డ్ కౌంటూ శ్రీను,కొత్తగూడెం నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం రాజశేఖర్, చుంచుపల్లి మండల అధ్యక్షుడు పెగడ బిక్షపతి, పాల్వంచ పట్టణ అధ్యక్షుడు కాపా శ్రీనివాస్ రావు,జిల్లా విద్యార్థి నాయకుడు అజ్మీరా సురేష్ నాయక్,పాల్వంచ పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు హెచ్ మధు,సర్పంచ్ గద్దల రమేష్ తదితరులు ఉన్నారు.